

కళాతపస్వి విశ్వనాథ్ మృతికి సిపిఎం సంతాపం

ఏలూరు: కళాతపస్వి కె.విశ్వనాథ్ మృతికి సిపిఎం జిల్లా కమిటీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఓ స్టూడియోలో సౌండ్ రికార్డు అర్టిస్టుగా సినీ జీవితం ప్రారంభించిన ఆయన 1965లో ఆత్మగౌరవం అనే చిత్రానికి దర్శకుడిగా అవకాశం వచ్చిందని, అదే చిత్రానికి నంది అవార్డు కూడా పొందడం గొప్పవిషయమన్నారు.అతి సామాన్యమైన కథలను ఎంచుకుని తన అద్భుతమైన ప్రతిభతో చిత్రాలను వెండితెర దృశ్యకావ్యంగా మలిచిన అరుదైన దర్శకుడు విశ్వానాథ్ అని కొనియాడారు. సామాజిక సంస్కరణల ఆవశ్యకతపై అనేక మంచి చిత్రాలు అందించారన్నారు. ఆయన చిత్రాల్లో తెలుగు సంస్కృతి ప్రతిబింబిస్తుందన్నారు. ఆయన దర్శకత్వంలో శంకరాభరణం, స్వాతిముత్యం, సాగర సంగమం, సిరిసిరి మువ్వ, సిరి వెన్నెల, అపద్బాంధవుడు, స్వయం కృషి వంటి అనేక ఆణిముత్యాల్లాంటి చిత్రాలు తీశారని తెలిపారు. 1992లో రఘుపతి వెంకయ్య అవార్డు, పద్మశ్రీ పురస్కారం పొందారని, 2016లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులే కాకుండా అనేక అవార్డులు పొందారని తెలిపారు. ఆయన మరణం సినీరంగానికి తీరని లోటన్నారు.

గొంతు దిగని 'గోరుముద్ద'..!

మెనూలో మార్పుతో ఇబ్బందులు
ఉమ్మడి జిల్లాలో సుమారు 12 వేల మంది విద్యార్థులు తినేందుకు విముఖత
తరచూ అస్వస్థతకు గురవుతున్న విద్యార్థులు
కొన్ని పాఠశాలల్లో సొంతమెనూ అమలు



ప్రజాశక్తి - భీమవరం

జగనన్న గోరుముద్ద విద్యార్థులకు గొంతు దిగడం లేదు. ప్రయివేటు సంస్థలు అందించే మధుర అన్నం పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంది. దీంతో పాఠశాలల్లో భోజనం తినేందుకు చాలామంది విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. ఉమ్మడి జిల్లాలో సరాసరి రోజుకు 10వేల నుంచి 12 వేల మంది విద్యార్థులు భోజనం తినడం లేదు. దీన్నిబట్టి ఆ భోజనం పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. జగనన్న గోరుముద్ద మెనూ మార్పు వల్ల మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో కొన్ని పాఠశాల్లోని తల్లిదండ్రుల కమిటీలు, ఉపాధ్యాయుల ఒప్పందం మేరకు సొంత మెనూను అమలు చేస్తున్నారు.

వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత విద్యార్థుల మధ్యాన భోజనం పథకంలో అనేక మార్పులు చేసింది. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంది. ఈ పథకంలో అనేకసార్లు మెనూలో మార్పులు చేర్పులు చేశారు. ప్రస్తుతం సోమవారం ఉడికించిన గుడ్డుతో వేడి పొంగలి, పలావ్‌తో ఎగ్ కర్రీ, చిక్కీ ఇస్తున్నారు. మంగళవారం దొండకాయ చెట్నీతో చింతపండు పులిహోర, ఉడికించిన గుడ్డు, బుధవారం వెజిటబుల్ రైస్, బంగాళదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ, గురువారం సాంబారు బాత్ లేక టమోటా చెట్నీతో నిమ్మకాయ రైస్, ఉడికించిన గుడ్డు, శుక్రవారం అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు లేక చిక్కీ, శనివారం ఆకుకూరతో అన్నం, పాలకూర, కరివేపాకు, కొత్తిమీర, పుదీనా వంటి ఆకుకూరలతో పెడుతున్నారు. అయితే ఈ మెనూ కొంతమంది విద్యార్థులకు నచ్చక భోజనం తినేందుకు ఆసక్తి చూపడం లేదు. దీనిపై అనేకసార్లు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో గతేడాది నవంబర్‌లో కొన్ని మార్పులు చేశారు. గతంలో ప్రతీ గురువారం వండి పెట్టే కిచిడీని విద్యార్థులు తినేవారు. దీనిస్థానంలో సాంబారు అన్నం పెట్టాలని మెనూలో మార్పులు చేశారు. గతంలో శనివారం తెల్ల అన్నం, సాంబారు వడ్డించేవారు. ప్రస్తుతం అది కాస్తా ఆకు కూరలతో అన్నంగా మార్చారు. అయినా కొన్ని సందర్భాల్లో విద్యార్థులు భోజనం తినేందుకు సంకోచిస్తున్నారు.

తరచూ విద్యార్థులకు అస్వస్థత

మధ్యాహ్న భోజనం మెనూ మార్పుతో విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతున్నారు. ఈ మెనూ విద్యార్థులకు పడటం లేదని, కొన్ని పాఠశాలల్లో గతంలో జరిగిన ఘటనలు నిదర్శనగా చెప్పొచ్చు. మండల కేంద్రమైన పాలకోడేరులో పుదీనా రైస్ తిన్న 20 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వీరందరినీ పాలుకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై భీమవరం డివిజన్ రెవెన్యూ అధికారి దాసి రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్‌వి.రమణ విద్యార్థులను పరామర్శించి వివరాలు సేకరించారు. ఈ ఘటనతో అధికారులు, జిల్లావాసులు ఆందోళనకు గురయ్యారు. అలాగే ఏలూరు జిల్లా పంగిడి, యర్నగూడెం ప్రాంతాల్లో కూడా మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవడంతో ఉమ్మడి జిల్లాలో కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల కమిటీ, ఉపాధ్యాయుల ఒప్పందం మేరకు సొంత మెనూ అమలు చేస్తున్నారు.

12 వేల మంది విద్యార్థులు గోరుముద్ద తినేందుకు విముఖత

రోజువారి గోరుముద్ద మెను ఒకటి, రెండు రోజులు రుచికరంగా ఉన్నప్పటికీ మిగతా రోజుల్లో సరిగా లేకపోవడంతో ఉమ్మడి జిల్లాలో సుమారు 10 వేల నుంచి 12 వేల మంది విద్యార్థులు తినేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 1382 ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మధ్యాహ్నం భోజనం అమలవుతోంది. ఈ పాఠశాలల్లో సుమారు లక్షా 15 వేల మంది విద్యార్థులున్నారు. దీనిలో రోజుకు సరాసరి 90 వేల మంది విద్యార్థుల నుంచి 98 వేల మంది వరకూ భోజనం చేస్తున్నారని అధికారులు లెక్కలు చెబుతున్నారు. ఏలూరు జిల్లాలో సుమారు మారు 1300 నుంచి 1500లోపు పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అమలవుతుంది. భోజనం చేస్తున్న విద్యార్థుల సంఖ్య అయితే వాస్తవపరిస్థితులు విరుద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. అధికారుల లెక్కలకు అనుగుణంగా విద్యార్థులు భోజనాలు చేయడం లేదని స్పష్టం అవుతోంది. 10 నుంచి 12 వేల మంది భోజనం చేసేందుకు విముఖత చూపుతున్నప్పటికీ అధికార యంత్రాంగం కనీస చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నాణ్యతలేని 'మధుర అన్నం'

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయివేటు సంస్థలు మధుర అన్నం పేరిట మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నాయి. అయితే ఈ మధుర అన్నం ఆశించిన మేర మధురంగా ఉండటం లేదని అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 70 ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మధుర అన్నం పంపిణీ చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో అనేక పాఠశాలల్లో ఈ మధుర అన్నం పంపిణీ జరుగుతుంది. అయితే అన్ని పాఠశాలలకు కలిపి ఒకే చోట భోజనాన్ని తయారుచేసి పంపిణీ చేస్తారు. విద్యార్థుల సంఖ్యను బట్టి తెల్లవారుజామునే భోజనాన్ని తయారు చేస్తున్న నేపథ్యంలో పాఠశాలలకు భోజనం వచ్చేసరికి పాడైపోతున్న పరిస్థితి అనేక సందర్భాల్లో తలెత్తింది. ఈ భోజనం కూడా రుచికరంగా ఉండట్లేదని, తినేందుకు విద్యార్థులు విముఖత చూపుతున్నారని జిల్లా సమీక్షా సమావేశంలో కలెక్టర్ సాక్షిగా జిల్లా మంత్రులు సమస్యను ఏకరువుపెట్టారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు నామమాత్రపు చర్యలు చేపట్టి చేతులు దులుపుకున్నారు. అయితే అప్పటి నుంచి సమస్య తరచూ ఉత్పన్నమవుతూనే ఉంది.

పటిష్టంగా అమలు చేస్తున్నాం
ఆర్‌వి.రమణ, జిల్లా విద్యాశాఖ అధికారి పశ్చిమగోదావరి

మధ్యాహ్న భోజనం నిర్వహణలో కొన్ని లోటుపాట్లు ఉన్నప్పటికీ జిల్లాలో పటిష్టంగా పథకాన్ని అమలు చేస్తున్నాం. జగనన్న గోరుముద్ద మెనూ ఎంతో పౌష్టికాహారంతో కూడుకుది. ఇది తినడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు పుష్టిగా ఉంటారు. కొంతమంది విద్యార్థులకు ఒకటి రెండు పరిస్థితుల్లో తినేందుకు విముఖత చూపడం వాస్తవమే. కానీ ఇలాంటి పరిస్థితుల్లో మెనూలో మార్పు చేసి విద్యార్థులకు వడ్డించడం జరుగుతుంది. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో గోరుముద్ద పథకాన్ని అమలు చేస్తున్నాము.



మాట్లాడుతున్న కె.ప్రభాకర్‌రెడ్డి

పోరాటాలతోనే రైతాంగ సమస్యలు పరిష్కారం

గ్రామస్థాయి నుండి రైతు సంఘాన్ని బలోపేతం చేయాలి
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే రైతుల ఆత్మహత్యలకు కారణం
ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమడోలు

పోరాటాలతోనే రైతాంగ సమస్యలు పరిష్కారమవుతాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం భీమడోలు జంక్షన్‌లోని కాట్రగడ్డ మధుసూదనరావు, అన్నపూర్ణ కళ్యాణమండపంలో రైతు సంఘం జిల్లా విస్తృత సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్లనే రైతాంగ ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ నష్టాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని చెప్పారు. రైతుల పంటలకు కనీస ధరలు రావడం లేదన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రైతాంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి రైతు సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. రైతులు ఐక్యమైతేనే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు, చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పాడి రైతులకు మినీ గోకులం షెడ్ల బిల్లులు బకాయిలు చెల్లించాలన్నారు. పాలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఆయిల్ పామ్ రైతులకు మొక్కలు అందించాలని, టన్ను గెలలకు రూ.20 వేలు ఇవ్వాలన్నారు. నల్ల తామర పురుగుతో నష్టపోయిన మిర్చి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రైతుల నుండి ధాన్యాన్ని ఫిబ్రవరి 15 వరకూ కొనుగోలు చేయాలని, రైతులకు హమాలీ ఛార్జీలు చెల్లించాలని కోరారు. చెరకు రైతులు ఆదుకోవాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల ఏర్పాటు ఆపాలన్నారు. రైతాంగ సమస్యలపై ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కోరారు. మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం తేవాలని రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతాంగ సమస్యల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. మెట్ట ప్రాంతానికి సాగునీరు అందించే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు జి.ప్రసాదరావు, కట్టా భాస్కర్‌రావు, కె.జలపాలు, బొడ్డు రాంబాబు, సిరిబత్తుల సీతారామయ్య, గండి రాజా, గుండపనేని సురేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, కౌలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ కె.అప్పారావు, జిల్లా కో- కన్వీనర్ వి.శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు పి.రామకృష్ణ

ప్రజాశక్తి - భీమడోలు

అంతర్జాతీయ చిరు ధాన్యాల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం 2023వ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా గుర్తించి ఆయా పంటల సాగుకు తగు ప్రోత్సాహకాలు అందజేస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు పి.రామకృష్ణ తెలిపారు. జిల్లాస్థాయిలో 250 ఎకరాల విస్తీర్ణంలో క్లస్టర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించేందుకు పైలెట్ గ్రామంగా ఎంపికైన భీమడోలులో కొనసాగుతున్న కార్యక్రమాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక ప్రయోజనాల ప్లాట్లు, మేలైన వ్యవసాయ పద్ధతుల అమలు, డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి నిర్వహణ, సమగ్ర పంట యాజమాన్య పద్ధతుల అమలుతీరును పరిశీలించారు. దీనిలో భాగంగా జీవామృతం తయారీ విధానాల పరిశీలన, వరి పైరును ఆశించే పురుగులు అదుపునకు వేప నూనె పంపిణీ కార్యక్రమం, వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ సహకారంతో మందులు చల్లడం వంటి కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ఉత్పత్తులు ఎక్కువ మొత్తాలలో సాధించేవిధంగా వ్యవసాయాధికారులు సహకరించాలన్నారు. రైతులను చైతన్యపరిచేందుకు క్లస్టర్‌స్థాయిలో భారీ విస్తీర్ణంలో పొలంబడి కార్యక్రమాన్ని భీమడోలులో నిర్వహిస్తున్నామన్నారు. పురుగు మందుల వినియోగం, ఎరువుల వాడకం తగ్గించే విధానాలు నాణ్యమైన ఎక్కువ మొత్తంలో దిగుబడి సాధించే పద్ధతులు తెలియజేశామన్నారు. వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో 14 వారాలపాటు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 2.62 లక్షల ఎకరాల్లో వివిధ పంటల సాగవుతున్నాయన్నారు. రైతుల అవసరాల కోసం రైతు భరోసా కేంద్రాలు, సహకార సంఘాల వద్ద 1.60 వేల టన్నుల ఎరువులు సిద్ధంగా ఉంచామన్నారు. ప్రస్తుతం వ్యవసాయానికి నీటి ఎద్దడి లేదన్నారు. ఎంటియు 1121 రకం వరిపై ఆకు ముడత సోకినట్లు గుర్తించామన్నారు. చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించే క్రమంలో రైతులు 250 ఎకరాల విస్తీర్ణంలో జొన్నను సాగు చేస్తు న్నారన్నారు. రైతులు నారుమడి దశలోనే గుళికలను వాడని కారణంగా కాండం తొలుచు పురుగు ఆశించి ఒదని తెలిపారు. జీవామృతం వినియోగి ంచడం ద్వారా లోపాన్ని అధిగమించొచ్చని తెలిపారు. వ్యవ సాయ శాఖ ప్రచారం చేస్తున్న మేరకు రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను వినియో గించి వ్యవసాయ ఉత్పత్తులను సిద్ధం చేస్తే వాటి అమ్మకం బాధ్యత, వారికి గిట్టుబాటు ధర కల్పించే బాధ్యతను వ్యవసాయ శాఖ చేపట్టే ప్రయత్నాలు చేస్తుందని వివ రించారు. ఏలూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పి.ఫణికుమార్ వరి పైరుకు ఆశిస్తున్న వివిధ రకాల తెగుళ్ల వాటి నివారణ, ఇతర అంశాలను వివ రించారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య శాఖ భీమ డోలు సహాయ సంచాలకులు డాక్టర్ పి.ఉషా రాజకుమారి, వ్యవసాయాధికారి ఉషారాణి, భీమడోలు ఎంపిపి ఆదాం, వైసిపి ప్రముఖులు రంగా పాల్గొన్నారు.

నేటి నుంచి హేలాపూరి బాలోత్సవం

ఏలూరు సిఆర్‌ఆర్‌పబ్లిక్ స్కూల్లో భారీ ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఏలూరు

హేలాపురి బాలోత్సవాల, మూడవ పిల్లల సంబరాలు ఏలూరు సర్ సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఈ నెల నాలుగు, ఐదు తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని గౌరవ అధ్యక్షులు, ఎంఎల్‌సి షేక్ సాబ్జీ తెలిపారు. రెండు రోజులపాటు 21 అకాడమిక్ అంశాలు, ఎనిమిది సాంస్కృతిక అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలకు 175 విద్యాలయాలయాల నుండి సుమారు ఏడు వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. 500 మంది నిర్వాహకులుగా, కోఆర్డినేటర్లుగా, న్యాయ నిర్ణేతలుగా సహకారం అందించనున్నారని తెలిపారు. చిన్నారుల్లో మానసిక ఆనందం కలిగించడం, వారిలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీయడం, వారిలో పోటీతత్వం పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశమని ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.వెంకటేశ్వరరావు, కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, కోశాధికారి కృష్ణారావు అన్నారు. అకాడమిక్, సాంస్కృతిక పోటీలు ముస్తఫా ఆలీ, నాట్యాచార్య లయన్ హేమసుందర్ నిర్వహణలో జరుగుతాయన్నారు. భోజన ఏర్పాట్లు, నిర్వహణ బాధ్యతలు జె.సత్యనారాయణరాజు, బొల్లా సత్యనారాయణ, మేతర అజయ్‌బాబు, కట్టా సత్యనారాయణ, హరినారాయణ, కూచిపూడి సత్యనారాయణ, అడుసుమిల్లి నిర్మల సహకారం అందించనున్నారన్నారు.



సంబరాలకు సిద్ధం చేసిన స్కూల్ ప్రాంగణం



సిద్ధమైన వేదిక



విద్యార్థుల భోజనశాల

దెందులూరు/పెదవేగి : ఏలూరులోని సర్ సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ ఆవరణలో 4, 5 తేదీల్లో నిర్వహించే హేలాపురి బాలోత్సవంలో విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని యుటిఎఫ్ దెందులూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు, పెదవేగి మండల ప్రధానకార్యదర్శి జి.జయకుకుమార్, టి.శ్రీనివాస్, పివి.రమణ సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటి పౌరులను దేశభక్తులుగా, సామాజిక దృక్పథం కలిగినవారిగా, పర్యావరణ ప్రేమికులుగా, సేవా తత్పరులుగా మార్చేందుకు విజ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ఈ బాలోత్సవ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. బాలోత్సవ పిల్లల సంబరాల్లో ఏలూరు నగరంతో పాటు ఏలూరు, పెదపాడు, పెదవేగి, దెందులూరు, భీమడోలు, ముసునూరు మండలాల్లోని 570 స్కూళ్లకు సంబంధించిన మూడో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న వేలాది మంది విద్యార్థులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. 60 రకాల కల్చరల్, అకాడమిక్ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తారని వివరించారు. ఏలూరు నగరంలో పెద్దఎత్తున జరుగుతున్న బాలోత్సవం మూడో పిల్లల సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. హేలాపురి బాలోత్సవంలో భాగంగా పాడుదమా స్వేచ్ఛా గీతం పాటను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేసేందుకు వెయ్యి మంది విద్యార్థులతో నాలుగో తేదీన కార్యక్రమం చేపట్టినట్లు వారు చెప్పారు. రెండు రోజులపాటు జరిగే ఈ సంబరాల్లో విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్, జ్ఞాపికలు అందజేస్తామని తెలిపారు. బాలోత్సవం విజయవంతానికి వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ విద్యార్థులను ప్రోత్సహించి వివిధ పోటీల్లో వారు పాల్గొనేలా చేసి సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బడ్జెట్ ప్రతుల దహనం

ప్రజాశక్తి - భీమడోలు

కార్పొరేట్ కంపెనీలకు వరాలు - వ్యవసాయ రంగానికి నిధుల కోత పెట్టిన కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భీమడోలు జంక్షన్‌లో బడ్జెట్ ప్రతులు దహనం చేసి రైతులు నిరసన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని, వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి భారీగా నిధులు కోత పెట్టారని విమర్శించారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమ ఫలితంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు ఈ బడ్జెట్లో ప్రతిపాదనలు లేకపోవడం దుర్మార్గమన్నారు. 2022 నాటికి మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి రైతుల పంటల ఖర్చులు రెట్టింపు చేశారని విమర్శించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతులకు ఇస్తున్న రూ.ఆరు వేలు ఏ మూలకూ సరిపోవు అని అన్నారు. ఎరువుల సబ్సిడీ నిధులు కోత పెట్టడం వల్ల ఎరువుల ధరలు పెరిగి రైతులు ఇబ్బందులు పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల ప్రస్తావన చేయకపోవడం అన్యాయమన్నారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి పది శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, బొడ్డు రాంబాబు, సిరిబత్తుల సీతారామయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కె.జలపాలు, జి.ప్రసాదరావు పాల్గొన్నారు.



ప్రతులు దహనం చేస్తున్న రైతు సంఘం నాయకులు

అక్రమ అరెస్టులు దుర్మార్గం : సిపిఎం

ప్రజాశక్తి - ఏలూరు

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ఖండించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిలు చేస్తున్న దీక్షకు ఆయన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అరెస్టయిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని గత 18 సంవత్సరాలుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని స్పష్టంగా హామీనిచ్చిం దని ఆయన గుర్తు చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక మడమ తిప్పి జిపిఎస్ అంటుందని, జిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు ప్రశాంతంగా సంకల్ప దీక్షలు నిర్వహించకుండా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం సరికాదన్నారు. జిల్లా నుంచి 50 మందికి ముందస్తు బైండోవరు నోటీసులు ఇచ్చారని, 29 శాఖలకు గాను 23 శాఖల నుంచి 164 మంది హాజరైతే అందులో 122 మంది అరెస్టు అయ్యారని తెలిపారు. ముఖ్యమంత్రి తాను రద్దు చేస్తానని చెప్పిన సిపిఎస్ రద్దు చేయమంటే ఈ విధంగా అరెస్టులు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ సంఘాలు, పిడిఎఫ్ ఎంఎల్‌సిలతో చర్చలు జరిపి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

చింతలపూడి : సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ గన్నవరం జరుగుతున్న సంకల్పదీక్షకు వెళ్లేందుకు బయలుదేరిన నాయకులను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అప్పారావు అన్నారు. వీరవల్లి పోలీస్ స్టేషన్ వద్ద నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు.

విద్యతోనే అభివృద్ధి

ప్రజాశక్తి - ఏలూరు

విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని, ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. కోవిడ్ కారణంగా తల్లితండ్రులను కోల్పోయిన బాలబాలికలకు పిఎం కేర్స్ కింద రూ.పది లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్ కారణంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తల్లితండ్రులను కోల్పోయిన 56 మంది బాల, బాలికలను గుర్తించి వారికి పిఎం కేర్స్ కింద రూ.పది లక్షలు పోస్టాఫీస్ డిపాజిట్ పథకంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వడ్డీని నెలకు రూ.ఐదు వేల చొప్పున చెల్లిస్తామని, 18 సంవత్సరాల వయస్సు తరువాత రూ.పది లక్షలు అందిస్తామన్నారు. కోవిడ్ కారణంగా తల్లితండ్రులను కోల్పోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వారికి అభిరుచి ఉన్న రంగాల్లో నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామన్నారు.

జిఓ 677ను రద్దు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి - దెందులూరు

పేదలకు, దళితులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను అసైన్డ్ చట్టానికి విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని 2022 అక్టోబర్‌లో ప్రభుత్వం ఇచ్చిన జిఓ నెంబర్ 677ను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జీవరత్నం, పి.రామకృష్ణ ప్రకటనలో తెలిపారు. జిఓను రద్దు చేయడంతోపాట దళితుల భూముల అమ్మకాలు, కొనుగోళ్లు రిజిస్ట్రేషన్ చేయకూడదని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం 1908 సెక్షన్ 22ఎ, 1954 ప్రకారం కూడా ప్రభుత్వం ఇచ్చిన భూములను రిజిస్ట్రేషన్ చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం 2018లో జిఓ విడుదల చేసిందని పేర్కొన్నారు. సిఎం జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓలో షరతులతో ఇచ్చిన పట్టాలను, ఫీల్డ్ కో ఆపరేటివ్ సొసైటీ భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఎవరో కోరారనే పేరుతో జిఓ ఇవ్వడం సరైంది కాదని తెలిపారు. దీనివల్ల దళితుల భూములను భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లయిందని పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన భూములను తిరిగి దళితులకు ఇవ్వాలని 9/77 చట్టాన్ని అమలు చేయాలని పెద్దఎత్తున పోరాటాలు జరుగుతున్నాయని వివరించారు. 2022లో ఇచ్చిన జిఓ 67 ప్రకారం 9/77 చట్టాన్ని తుంగలో తొక్కారని పేర్కొన్నారు. కొంతమంది భూస్వాములకు, అధికారపార్టీ అనుయాయులకు భూములు కట్టబెట్టేందుకే ఈ జిఓ తీసుకొచ్చారని పేర్కొన్నారు. తక్షణం 2022లో ఇచ్చిన జిఓ 677ను రద్దు చేసి 9/77' చట్టాన్ని అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

టి.నరసాపురం : మండలంలోని రామమ్మగూడెం పోరాట కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అసైన్డ్ భూములను పేదలకు, దళితులకు, గిరిజనులకు పట్టాలిచ్చారన్నారు. ఇప్పుడు ఆ అసైన్డ్ భూములను ఎలాగైనా సంపన్నులకు, కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి అనుకూలంగా జిఓ నెంబర్ 677 తెచ్చారన్నారు. ఆ జిఓను రద్దు చేసి 9/77 చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మడకం సుధారాణి, పూసం సూర్యరావు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : మండలంలోని ఎ.పోలవరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం మాట్లాడుతూ పేదల భూములు భూస్వాములకు కట్టబెట్టడానికి జిఓను తీసుకొచ్చారన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే 677 జిఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎ.ప్రభాకరరావు, బత్తుల వెంకన్న, ఎర్రమాల కుమారి, ఆర్.సత్యవతి, తానం సోమాలమ్మ, దొమ్మేటి వెంకటేశ్వరరావు, జ్వాలా వెంకటేష్, మొగలి మంగ, గంధం లక్ష్మి పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెంలో ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

కన్నాపురంలో సిఐటియు బృందం పర్యటన

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

కొయ్యలగూడెంలోని కన్నాపురం చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రాంతంలో సిఐటియు బృందం శుక్రవారం పర్యటించింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు [illegible] రాంబాబు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కూలీలకు కేంద్ర బడ్జెట్ కోత కోసిందన్నారు. ఎరువులు, సబ్సిడీ వంటగ్యాస్, ఆహార సబ్సిడీ అన్నింటినీ తీసేశారన్నారు. కార్పొరేట్లకు మాత్రం ఊడిగం చేస్తూ దేశంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలను నష్టాల ముంచుతున్నారు. ప్రత్యేక హోదా ఊసే లేదన్నారు. ఈ కార్యక్రమంలో కె.మణి, కె.బుజ్జులు, జి.బుజ్జులు, జి.దాసు, ఎస్.వెంకటేష్, ఎ.రాధా, ఎ.మరియమ్మ, ఎస్.సత్యం పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెదవేగి

కరువు పనుల్లో కష్టపడి పనిచేసేవారికి ఎక్కువ వేతనం పొందే అవకాశం ఉందని పెదవేగి ఎంపిడిఒ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన గార్లమడుగు పంచాయతీ సూర్యారావుపేట చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పనిచేస్తున్న కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్ వేసిన మస్తరును ఎంపిడిఒ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీలు తప్పనిసరిగా ఉండాలన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలి

ప్రజాశక్తి - ముదినేపల్లి

పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం మండల కార్యదర్శి చిన్నం మాధవ్ అన్నారు. ముదినేపల్లిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరల పేద ప్రజలకు ఏమాత్రం అందుబాటులో లేవన్నారు. ఆకాశాన్నంటిన ధరలతో పేదలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు అందు బాటులో నిత్యావసర వస్తువుల ధరలు ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



పంటలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి, జోనల్ కో-ఆర్డినేటర్

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

ప్రజాశక్తి - ముసునూరు

రసాయనిక, క్రిమి సంహారక మందులు వాడకం తగ్గించి ప్రతి ఒక్క రైతు పకృతి వ్యవసాయం చేపట్టాలని మండల వ్యవసాయాధికారి సిహెచ్.శ్రీనివాసరావు, జోనల్ కో-ఆర్డినేటర్ హాసన్ తెలిపారు. మండలంలోని ముసునూరు, చింతలవల్లి, కొర్లగుంట గ్రామాల్లోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శుక్రవారం అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించవచ్చన్నారు. పకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయల వల్ల అనారోగ్యం బారిన పడకుండా ఉంటారన్నారు. ఈ పకృతి వ్యవసాయ పద్ధతిలో పండించే ప్రతి రైతు జీవామృతం, మదర్ కల్చర్‌గా తయారు చేసుకుని పంటలో ఏ విధంగా ఉపయోగించాలో ఆ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పద్మ, శారమ్మ పాల్గొన్నారు.

గుండుగొలనులో పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - భీమడోలు

గుండుగొలను పశువైద్యశాల కేంద్రంగా నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరం సేవలను వినియోగించుకోవాలని గ్రామ ఉపసర్పంచి ముదుండి సూర్యనారాయణ రాజు కోరారు. గుండుగొలను పశు వైద్యశాల వైద్యులు ఐ.రమ్యశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 25 పశువులకు గర్భకోశ వ్యాధి నిరోధక చికిత్స, వంద గొర్రెలకు పారుడు వ్యాధి నిరోధక చికిత్స అందించారు. అనంతరం గ్రామ ఉపసర్పంచి చేతుల మీదుగా పశువులకు ప్రత్యేకించిన మందులను పాడి రైతులకు అందించారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి - ముదినేపల్లి

ద్విచక్రవాహనదారులందరూ తప్పక హెల్మెట్ ధరించాలని ఎస్ఐ షణ్ముఖసాయి అన్నారు. ముదినేపల్లిలో స్వామ్ ఐటిఐలో హెల్మెట్ వాడకంపై విద్యార్థులకు శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక శాతం ప్రజలు హెల్మెట్ వాడకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య అధికంగా ఉందన్నారు. సురక్షిత ప్రయాణానికి ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి - గణపవరం

గణపవరంలో మంచినీటి సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) అన్నారు. స్థానిక సువర్ణ గుండం మంచినీళ్ల చెరువు పూడిక తీత పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వాసుబాబు మాట్లాడుతూ చెరువు పూడిక తీతకు రూ.15 లక్షల నిధులతో పనులు చేపట్టినట్లు చెప్పారు. 40 సంవత్సరాలుగా చెరువు పూడిక తీయకపోవటం వల్ల తరుచూ మంచినీటి సమస్య వచ్చేదనిన్నారు. మండలంలో 25 గ్రామాల్లోనూ సమస్య పరిష్కారానికి జల జీవన మిషన్ పథకం ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - గణపవరం

వైసిపి హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) అన్నారు. జల్లి కాకినాడలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నాగేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి వై.ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - భీమడోలు

పొలసానిపల్లిలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒక తాటాకిల్లు దగ్ధం కాగా సుమారు రూ.1.50 లక్షల ఆస్తినష్టం సంభవించింది. ఏలూరు ఫైర్‌స్టేషన్ వారు అందించిన వివరాల ప్రకారం... మద్దాల శ్రీమన్నారాయణకు చెందిన తాటాకింట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. స్థానిక ఫైర్‌స్టేషన్‌కు చెందిన వాహనం మరమ్మతులకు గురవ్వడంతో ఏలూరు అగ్నిమాపక కేంద్రానికి చెందిన వాహనం వచ్చి మంటలను అదుపుచేసింది. అప్పటికే ఇల్లు దగ్ధమైంది.

వ్యాన్ బోల్తా : డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని గంపలగూడెం వద్ద జాతీయ రహదారిపై అదుపుతప్పి వ్యాన్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలవ్వగా, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిద్దరిని స్థానికులు జీలుగుమిల్లి పిహెచ్‌సికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. వాహనం సోలాపూర్ నుంచి కలకత్తా ద్రాక్ష లోడుతో వెళ్తున్నట్లు గుర్తించారు.

కోడిపందేల స్థావరంపై దాడి

ప్రజాశక్తి - కుక్కునూరు

మండల పరిధిలోని లంకాలపల్లిలో కోడిపందేల స్థావరంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. ఈ దాడిలో 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. 20 ద్విచక్రవాహనాలు, రూ.60 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

రహదారి విస్తరణ పనులు.. ప్రజలకు అవస్థలు

కుళాయి పైపులైన్లు ధ్వంసం
తాగునీటి కోసం గ్రామస్తుల అవస్థలు
మరమ్మతుల నిమిత్తం డబ్బులు వసూలు
పట్టించుకోని అధికారులు



కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు వేసిన పైపులైన్

ప్రజాశక్తి - మండవల్లి

జాతీయ రహదారి విస్తరణ పనులు మండవల్లిలో ఇమిడి ముమ్మడిగా నిర్వహిస్తున్నారు. దీంతో పైపులైన్లు ధ్వంసమై గ్రామస్తులకు తాగునీరందని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే గ్రామస్తుల నుంచే డబ్బులు వసూలు చేసి పైపులను మరమ్మతులు చేస్తున్నారు. చెప్పుకునేందుకు అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండవల్లిలో రహదారి విస్తరణ పనులు గుత్తేదారుడు నిర్లక్ష్యంగా నిర్వహించడంతో తాగునీటి పైపులు ధ్వంసం అయిపోయాయి. దీంతో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. దీనిపై అడిగితే గుత్తేదారుడు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని గ్రామస్తులు చెబుతున్నారు. పైపులు మరమ్మతులు చేసి తాగునీరు అందించేలా చర్యలు తీసుకునేందుకు అధికారులు ఎవరూ కానరాకపోవడంతో గుత్తేదారుడు మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గ్రామస్తుల నుంచి డబ్బులు వసూలు చేసి మరీ పైపులు మరమ్మతులు చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గుత్తేదారుడితో పంచాయతీ అధికారి మధ్యవర్తి ములాకత్ అయి వ్యక్తిగత కుళాయిలు లేని వారికి గుట్టుచప్పుడు కాకుండా వ్యక్తిగత కుళాయి కనెక్షన్ ఇచ్చేసి రూ.వేలు సొమ్ము చేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మరమ్మతుల పేరుతో వ్యక్తిగత కుళాయి లేనివారికి గుట్టు చప్పుడు కాకుండా కనెక్షన్ వేసుకునేలా గుత్తేదారుడు పైపులైన్లను ఏర్పాటు చేశారు. గతంలో కూడా మధ్యవర్తి పంచాయతీ అధికారులు కుళాయిలను రాత్రివేళలో గుట్టు చప్పుడు కాకుండా కనెక్షన్లను ఇచ్చేసి రూ.లక్షల్లో సొమ్ము చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయని ప్రజలు బహిరంగంగానే స్పష్టం చేస్తున్నారు. కుళాయిల ద్వారా పంచాయతీకి రావాల్సిన సొమ్మును స్వాహా చేస్తూ ప్రత్యక్షంగానే గ్రామాభివృద్ధికి పంచాయతీ అధికారులు మధ్యవర్తి అడ్డంకిగా మారడం మండవల్లి అభివృద్ధిలో కుంటుపడిపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విస్తరణ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించి ధ్వంసం చేసిన కుళాయిలను గుత్తేదారడే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మరమ్మతుల పేరుతో కుళాయిలను అమ్మేసి సొమ్ము చేసుకోవడానికి చూస్తున్న పంచాయతీ అధికారులు మధ్యవర్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు. దీనిపై కార్యదర్శి తోట శ్రీనివాసరావును వివరణ కోరగా విస్తరణ పనుల్లో వ్యక్తిగత పైపులైన్లు ధ్వంసమైన మాట వాస్తవమేనన్నారు. గుత్తేదారుడు కుళాయి కనెక్షన్ లేని గృహానికి కొత్త కనెక్షన్లను వేసిన సంగతి తన దృష్టికి వచ్చిందన్నారు. పూర్తి స్థాయిలో పరిశీలించి పంచాయతీ అనుమతులు లేనిదే కొత్త కనెక్షన్లు మరమ్మతులు చేయొద్దని హెచ్చరికలు జారీ చేశారని చెప్పారు. వేసిన కనెక్షన్ తొలగించేలా చర్యలు తీసుకుంటారని చెప్పారు.

11 మందికి జగనన్న విదేశీ విద్యాదీవెన

ప్రజాశక్తి - ఏలూరు

జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం కింద జిల్లాలో 11 మంది విద్యార్థులకు మొదటి విడతగా రూ.1.13 కోట్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకాన్ని తాడేపల్లి నుంచి సిఎం జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నూజివీడు ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని పథకం లబ్ధిదారులతో కలెక్టర్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ రూపక చెక్కును లబ్ధిదారులకు అం దించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాటా్లడుతూ జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన ముగ్గురికి రూ.24.61 లక్షలు, వెనుకబడిన తరగతులకు చెందిన ఒక్కరికి రూ.14 లక్షలు, ఇబిసికి చెందిన ఐదుగురికి రూ.50.17 లక్షలు, కాపు సంక్షేమ శాఖకు సంబంధించి ఒకరికి రూ.18.43 లక్షలు, మైనారిటీస్‌కు సంబంధించి ఒకరికి రూ.5.70 లక్షలు జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంలో మొదటి విడతగా విడుదల చేసిన ట్లు తెలిపారు. ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాటా్లడుతూ విద్యారంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూదనరావు, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి నాగరాణి, మైనారిటీస్ సంక్షేమ శాఖాధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏలూరు కమిషనర్‌గా వెంకటకృష్ణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే లక్ష్యంగా పని చేస్తానని ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ తెలిపారు. స్థానిక ఏలూరు నగర పాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరిచేందుకు విచ్చేసిన సంక్రాంతి వెంకటకృష్ణకు నగరపాలక సంస్థ అధికారులు ఘనస్వాగతం పలికారు. సంక్రాంతి వెంకటకృష్ణ గతంలో ప్రకాశం జిల్లా ఒంగోలు కమిషనర్‌గా పనిచేశారు. అనంతరం ఉద్యోగోన్నతిపై రాష్ట్ర మెప్మా కమిషనర్ కార్యాలయంలో ఒఎస్‌డిగా బదిలీ అయ్యారు. అక్కడ విధులను నిర్వహిస్తున్న ఆయనకు రెండు రోజుల క్రితం ఏలూరు నగర పాలకసంస్థ కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన ఏలూరు నగరపాలక సంస్థలో కమిషనర్‌గా బాధ్యతలను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు పూల బొకేలను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా ఏలూరు నగరపాలక సంస్థలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. నగర ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎంఎల్ఎ ఆళ్ల కృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని), నగరపాలక సంస్థ మేయర్ షేక్‌నూర్జహాన్‌పెదబాబు సహాయ సహకారాలను తీసుకుంటామన్నారు.

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

విద్యార్థులు దోమల నిర్మూలనలో కీలక పాత్ర పోషించాలని ఏలూరు కార్పొరేషన్ 38వ డివిజన్ కార్పొరేటర్ తోట శివ తెలిపారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా స్థానిక సుబ్బమ్మదేవి హైస్కూల్ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కొత్తపేట అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రామినేని రోహిత్ మాట్లాడుతూ జ్వరం వస్తే అశ్రద్ధ చేయవద్దని, డెంగీ, మలేరియా సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డివిజన్ అసిస్టెంట్ మలేరియా నివారణ అధికారి గోవిందరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ స్టీఫెన్ రాజు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎఎన్ఎంలు ఆదిలక్ష్మి, దుర్గ, వెంకటలక్ష్మి, రమాదేవి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గణపవరం : గణపవరం పిహెచ్‌సి ఆధ్వర్యంలో శుక్రవారం నాలుగు సచివాలయాల్లో డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం డాక్టర్లు పి.సంతోష్‌నాయుడు, పి కిరణ్మయి మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరుగుతాయన్నారు. దోమ కాటు వల్ల డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా వంటి రోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ జి.విల్సన్‌బాబు, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రాస్ శాలరీ సాధనకు పోరాటం

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులు తమకు న్యాయపరంగా రావాల్సిన నూరు శాతం గ్రాస్ శాలరీ సాధన కోసం ఈ నెల ఐదో తేదీన సమావేశం కాబోతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరుగనున్న ఈ కీలక సమావేశం వివరాలను కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జివివి.ప్రసాద్, పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్ నేతల ప్రకాష్ శుక్రవారం రాత్రి తెలిపారు. తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్ సమీపంలోని ఎన్‌జిఒ హోం ఆవరణలో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే సమావేశానికి పశ్చిమగోదావరి జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘ ముఖ్య నేతలందరూ హాజరవుతున్నారని వారు చెప్పారు. గ్రాస్ శాలరీ విషయంలో కూడా గత, ప్రస్తుత ప్రభుత్వాలు దోబూచులాటలాడుతూ తీరని అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై తమ వేదనను ప్రభుత్వ పెద్దలకు పలుమార్లు చెప్పుకున్నా ఫలితం శూన్యం కావడంతో న్యాయ పోరాటమే శరణ్యంగా భావించి న్యాయస్థానాన్ని ఆశ్రయించామని వారన్నారు. ఇదే విషయమై వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులు కీలక నిర్ణయం తీసుకోవడానికి తాడేపల్లిగూడెంలో సమావేశం కాబోతున్నామని వారు చెప్పారు.

కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - టి.నరసాపురం

గ్రామీణ మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు అభినందనీయమని మక్కినవారిగూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు ఆచంట సూర్యనారాయణ అన్నారు. మండలంలోని మక్కినవారిగూడెంలో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆచంట సూర్యనారాయ, అత్తులూరి సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తపన ఫౌండేషన్ ప్రతినిధి సాయి మాట్లాడుతూ మండలంలో 30 మంది మహిళలకు మొదటి బ్యాచ్‌గా కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పట్ల ఆసక్తి గల మహిళలు ముందుకు రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మాలంపాటి హరిబాబు, సిరిమళ్ల నాగార్జున, సాదు కుబేర వరప్రసాద్, దామిశెట్టి కేశవరావు, బొప్పన నాగేశ్వరావు పాల్గొన్నారు.

రైతులకు పలు సూచనలు

ప్రజాశక్తి - దెందులూరు

మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్థానిక కార్యాలయంలో పలువురు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రస్తుత దాళ్వా పంటలో వరిపై కాండం తొలుచు పురుగును గమనించి దాని నివారణకు ఏ పురుగుల మందు వాడాలో సమాచారం బోర్డుపై తెలియజేసి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ గ్రామ అధికారులు, కళాశాల విద్యార్థినులు రమేష్, రామకృష్ణ, గిరిజా కుమారి, లక్ష్మి, భావన, శ్వేత, ప్రమీల, జ్యోతక, రైతులు పాల్గొన్నారు.

బలివే తిరునాళ్ల ఏర్పాట్లపై నేడు సమీక్ష

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని బలివే గ్రామంలో ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించే తిరునాళ్ల ఉత్సవాల ఏర్పాట్లపై మండల, డివిజన్ స్థాయి అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ టి.విశ్వేశ్వరరావు తెలిపారు.

కుష్టుపై అవగాహన

ప్రజాశక్తి - గణపవరం

శరీరంపై స్పర్శ లేని మచ్చలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని లెప్రసీ నోడల్ పర్సన్ నామాల రాజు అన్నారు. మండలంలోని ముప్పర్తిపాడు యుపి స్కూలులో శుక్రవారం కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుష్టు నివారణకు మల్టి డ్రగ్ థెరపీ ఒక్కటే మార్గమన్నారు. శరీరంపై మచ్చలు ఉంటే వెంటనే స్థానిక పిహెచ్‌సిలో పరీక్షలు చేయించుకుని మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మలేరియా నివారణ అధికారి వైవి. లక్షణరావు, పాఠశాల హెచ్‌ఎం కె.శిరోమణి, ఉపాధ్యాయులు లక్ష్మీదుర్గా పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

ప॥గో॥జిల్లా, పోడూరు మండలం, కవిటం గ్రామం, చర్చిపేట నివాసి అయిన **చిక్కాల రాణి, భర్త: సురేష్** ఇంటి నుండి బయలుదేరి అంతర్వేది వెళ్ళి తిరిగి వస్తుండగా చిక్కాల రాణి యొక్క హ్యాండ్ బ్యాగ్ పడిపోయినది. ఆబ్యాగులో పాస్‌పోర్టు ఉన్నది. పాస్‌పోర్టు నంబరు **N7852341 పోయినది.** దయచేసి ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

చిక్కాల రాణి
భర్త: సురేష్, డో.నెం. 9-45, చర్చిపేట, కవిటం, పోడూరు మండలం, ప॥గో॥జిల్లా. పిన్: 534338. సెల్: 99639 95957

DOCUMENT MISSING

I, **Vegesna Eswara Raju, S/o (Late) Markandeya Raju,** Resident of Flat No.101, B8081, Sairam Enclave, Vengalarao Colony, Hyderabad, present at Bhimavaram, do hereby submit that **Kurella Ramalingeswara Rao, S/o. Venkatraju,** Resident of Matayapur Village, Veeravasaram Mandal, has executed and mortgaged the property dated 7-9-2011 in my favour in an extent of 0-50 cents in RS.No.362/5 and Ac.2-93 cents in S.No.363 and Ac.0.56 cents in S.No.359/1 situated in Matsyapur Village by borrowing a sum of Rs.8,00,000/- from me vide registered document No.4408/2011 of the SRO, Narsapuram. The original Registered Doct. No.4408/2011 dated 7-9-2011 is lost while going on my two wheeler moter cycle to take out Xerox copies from Florenza Pedamiram to J.P Road, Bhimavaram on 18-01-2023 and inspite of my best, could not trace it. The above Said true and correct to the best of my knowledge. If any one found document please hand over to bellow address.

VEGESNA ESWARA RAJU
S/o. Markandeya Raju, Florenza, Pedamiram, Bhimavaram. Cell: 98497 7797

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో
C.C.No. 201 of 2020

బిట్వీన్:
గోకా గంగారావు ...కంప్లెయినెంట్
మరియు
పోసిన నాగరాజు, తండ్రి: లేటు గిరి వెంకటేశ్వరరావు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డీలర్, సాయిరాంపేట, చేబ్రోలు-534406
...ముద్దాయి

పై నెంబరు కేసులో ముద్దాయికి పలుమార్లు కేసు సమన్లు పంపించినప్పటికీ తీసుకొనక దురుద్దేశ్యముతో కాలయాపన చేయుచున్నారని కావున పై శ్రీ కోర్టు వారు Substitite Service ద్వారా సమన్లు అమలు చేయుటకు పేపరు ప్రకటనకు ఆర్డరు వేసియున్నారు. కావున ముద్దాయి స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని **ది.28-02-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలెను.** లేని ఎడల పై నెంబరు కేసు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

03-02-23. **వి.లక్ష్మీనారాయణ (VLN)**
అడ్వకేట్, తాడేపల్లిగూడెం-534101

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
A.S.NO.91 OF 2020

Between:
The union Bank of India, (formed with merger of Andhra Bank), Human Resources Department (IR), Head Office, Hyderabad, represented by its Chief Manager
...Appellant/Plaintiff
A N D
Ms. DivyaKadali & another
...Respondents/Defendants

To,
R.1).Ms. DivyaKadali, D/o.Sri K.R.N GovindaRaju, aged not known to the appellant but major, occ: Ex Probationary Officer in JMGS-1, Code No.34044, R/o.D.No.27-6-5, Old Bharathi Convent Bidg, KattamuriVari Street,Tanuku, West Godavari District, Andra Pradesh-534211
R.2) Sri K.R.N. Govinda Raju, S/o.Sri Chandranna, aged not known to the appellant but major,R/o.D.No.27-6-5, Old Bharathi Convent Bidg Kattamuri Vari Street, Tanuku, West Godavari District, Andhra Pradesh-534211
...Respondents 1& 2

The Appellant/Plaintiff filed the above numbered appeal against you, Praying to allow this appeal by setting aside the judgement and decree dated 04-02-2020 in O.S.No.2428/2016 on the file of the learned XXI junior Civil Judge, City Civil Court, AT Hyderabad and decree the suit as prayed for. the same stands posted to 01-03-2023 for your appearance in person or through duly appointed advocate at 10-30 A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.MUJIB KUMAR)
Counsel for the appellant/Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad
Telengana State- 500 036

పాస్‌పోర్టు పోయినది

బొల్లారపు వెంకటేశ్వరరావు, తండ్రి: బొల్లారపు నాగరాజు అను నేను ది.16-01-2023వ తేదీన పెంటపాడు గాంధీ బొమ్మ సెంటర్‌లోని జిరాక్సు షాపుకు వెళ్ళుతుండగా మార్గ మధ్యలో నాకు చెందిన **L4388183 నెంబరు గల పాస్‌పోర్టు పోయినది.** ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

గుత్తికొండ శ్రీనివాసరావు
అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
సెల్: 98480 50089

పాస్‌పోర్టు పోయినది

VENDRA DURGA అను నాకు **KUWAIT**లో రాయభార కార్యాలయం అధికారులు ది.06-08-2017న **R8113193** నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసారు. సదరు పాస్‌పోర్టు జిరాక్సు కాపీలు తీయించునేందుకు నరసాపురం పట్టణం మెయిన్‌రోడ్డుకు వెళ్తుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన, నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.

VENDRA DURGA
W/o. V.Mohana Venkata Krishna, D.No. 5-8-14, Park Road, Near Saibaba Temple, Narasapuram-534275, W.G.District, A.P.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT KAIKALUR
O.S. No. 245/2021

Between:
Mungara Venkateswara Rao ...*Plaintiff*
AND
1. Jayamangala Peddimtlamma and 7 others ...*Defendants*

To:
D-2: Jayamangala Nagaraju, S/o. late Prabhudasu, R/o. Near Varalamma Temple, Ashok Nagar, Eluru, Eluru Mandal, W.G.District, Eluru PJCJC.
D-3: Jayamangala Venkateswara Rao, S/o. late Prabhudasu, R/o. Pattebad, Near Labor Office, Near Ganganamma Temple, Ashok Nagar, Eluru, Eluru Mandal, W.G.District, Eluru PJCJC.
D-5: Bale Lakshmi, W/o. Satyanarayana, Hindu, aged about 43 years, Housewife, R/o. Penumakalanka Village of Mandavalli Mandal, Eluru District, Kaikalur JCJC.

పై నెంబరు దావాను వాది, ప్రతివాదుల నుండి ప్రాంశరీ నోటు బాకీ నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలోని 2, 3, 5 ప్రతివాదులకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ 2, 3, 5 ప్రతివాదులు దావా సమన్లు తీసుకొని యుండలేదు. కాబట్టి ఈ దావా గురించి 2, 3, 5 ప్రతివాదులకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్ననూ పై కోర్టు వారి ఎదుట **ది. 15-02-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి తెల్పుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున దావా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది: 15-02-2023

జి.పి.దీక్షితులు
శ్రీమతి జి.పద్మవతి
అడ్వకేట్సు, కైకలూరు
(వాది తరుపు న్యాయవాదులు)
సెల్: 9849875003

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT KAIKALUR
O.S. No. 246/2021

Between:
Mungara Durgamma ...*Plaintiff*
AND
1. Jayamangala Peddimtlamma and 7 others ...*Defendants*

To:
D-2: Jayamangala Nagaraju, S/o. late Prabhudasu, R/o. Near Varalamma Temple, Ashok Nagar, Eluru, Eluru Mandal, W.G.District, Eluru PJCJC.
D-3: Jayamangala Venkateswara Rao, S/o. late Prabhudasu, R/o. Pattebad, Near Labor Office, Near Ganganamma Temple, Ashok Nagar, Eluru, Eluru Mandal, W.G.District, Eluru PJCJC.
D-5: Bale Lakshmi, W/o. Satyanarayana, Hindu, aged about 43 years, Housewife, R/o. Penumakalanka Village of Mandavalli Mandal, Eluru District, Kaikalur JCJC.

పై నెంబరు దావాను వాది, ప్రతివాదుల నుండి ప్రాంశరీ నోటు బాకీ నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలోని 2, 3, 5 ప్రతివాదులకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ 2, 3, 5 ప్రతివాదులు దావా సమన్లు తీసుకొని యుండలేదు. కాబట్టి ఈ దావా గురించి 2, 3, 5 ప్రతివాదులకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్ననూ పై కోర్టు వారి ఎదుట **ది. 15-02-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి తెల్పుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున దావా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది: 15-02-2023

జి.పి.దీక్షితులు
శ్రీమతి జి.పద్మవతి
అడ్వకేట్సు, కైకలూరు
(వాది తరుపు న్యాయవాదులు)
సెల్: 9849875003

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT KAIKALUR
I.A. No. 228/2021 in O.S. No. 246/2021

Between:
Mungara Durgamma ...*Petitioner*
AND
1. Jayamangala Peddimtlamma and 7 others ...*Respondents*

To:
R-2: Jayamangala Nagaraju, S/o. late Prabhudasu, R/o. Near Varalamma Temple, Ashok Nagar, Eluru, Eluru Mandal, W.G.District, Eluru PJCJC.
R-3: Jayamangala Venkateswara Rao, S/o. late Prabhudasu, R/o. Pattebad, Near Labor Office, Near Ganganamma Temple, Ashok Nagar, Eluru, Eluru Mandal, W.G.District, Eluru PJCJC.
D-5: Bale Lakshmi, W/o. Satyanarayana, Hindu, aged about 43 years, Housewife, R/o. Penumakalanka Village of Mandavalli Mandal, Eluru District, Kaikalur JCJC.

పై నెంబరు పిటీషన్‌ను పిటీషనరు, రెస్పాండెంట్ల నుండి ప్రాంశరీ నోటు బాకీ నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లోని 2, 3, 5 రెస్పాండెంట్లకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను 2, 3, 5 రెస్పాండెంట్లు నోటీసులు తీసుకొని యుండలేదు. కాబట్టి ఈ పిటీషన్ గురించి 2, 3, 5 రెస్పాండెంట్లకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్ననూ పై కోర్టు వారి ఎదుట **ది. 15-02-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి తెల్పుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున దావా/పిటీషన్ తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది: 15-02-2023

జి.పి.దీక్షితులు
శ్రీమతి జి.పద్మవతి
అడ్వకేట్సు, కైకలూరు
(పిటీషనరు తరుపు న్యాయవాదులు)
సెల్: 9849875003

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT KAIKALUR
I.A. No. 227/2021 in O.S. No. 245/2021

Between:
Mungara Venkateswara Rao ...*Petitioner*
AND
1. Jayamangala Peddimtlamma and 7 others ...*Respondents*

To:
R-2: Jayamangala Nagaraju, S/o. late Prabhudasu, R/o. Near Varalamma Temple, Ashok Nagar, Eluru, Eluru Mandal, W.G.District, Eluru PJCJC.
R-3: Jayamangala Venkateswara Rao, S/o. late Prabhudasu, R/o. Pattebad, Near Labor Office, Near Ganganamma Temple, Ashok Nagar, Eluru, Eluru Mandal, W.G.District, Eluru PJCJC.
D-5: Bale Lakshmi, W/o. Satyanarayana, Hindu, aged about 43 years, Housewife, R/o. Penumakalanka Village of Mandavalli Mandal, Eluru District, Kaikalur JCJC.

పై నెంబరు పిటీషన్‌ను పిటీషనరు, రెస్పాండెంట్ల నుండి ప్రాంశరీ నోటు బాకీ నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లోని 2, 3, 5 రెస్పాండెంట్లకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను 2, 3, 5 రెస్పాండెంట్లు నోటీసులు తీసుకొని యుండలేదు. కాబట్టి ఈ పిటీషన్ గురించి 2, 3, 5 రెస్పాండెంట్లకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్ననూ పై కోర్టు వారి ఎదుట **ది. 15-02-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి తెల్పుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున దావా/పిటీషన్ తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది: 15-02-2023

జి.పి.దీక్షితులు
శ్రీమతి జి.పద్మవతి
అడ్వకేట్సు, కైకలూరు
(పిటీషనరు తరుపు న్యాయవాదులు)
సెల్: 9849875003